# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఆదివారం 30 అక్టోబర్ 2022


## కష్టమైనా ఇష్టపడి చదివితే లక్ష్యసాధన సాధ్యం



రాజంపేట అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టమైనా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చునని 3వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఆర్.వివిఎన్ మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలతో పాటు తాము చదువుకొన్న కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలోనే చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి సరస్వతి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు పౌరునికి రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నాయన్నారు. ఈ హక్కులను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలు కూడ పెంచుకోవాలన్నారు. సమావేశంలో రాజంపేట ఆర్‌డిఒ ఎం.కోదండరామిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం, డిఎఫ్‌సి శివభాస్కర్‌రెడ్డి, ఎజిపి గురుప్రతాప్‌రెడ్డి, సిఐ నరసింహరాజు, దిశ సిఐ చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.లక్ష్మీనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ విజయభాస్కర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదేనా ఆదర్శ పాఠశాల విద్యార్థుల చదువు

పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను కూడా విద్యను అందించాలని ఆదర్శ పాఠశాలలను ప్రయోగాత్మకంగా నిర్వహించాలని ఆదేశాలు ఇస్తే కొంత మంది ఉపాధ్యాయులు విద్యార్థులచే వంట పనులకు ఉపయోగించుకుని వారి బాల్య జీవితాన్ని వీధి పాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.. ఇకనైనా ప్రభుత్వం తలపెట్టిన ఉన్నత భావాన్ని పిల్లలపై బోధించడమే కాకుండా వారిచే ఇటువంటి పనులు నిర్వహించకుండా ఉన్నతాధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



వంట పనులు నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు

## పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకొని ఆరోగ్యంగా జీవించాలి
- పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం
- ప్రారంభోత్సవంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం నగరంలోని ఉమేష్ చంద్ర స్మారక పోలీస్ కల్యాణ మండపంలో పోలీసు, హోంగార్డులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు, విశ్రాంత సిబ్బందికి ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, ఫిజీషియన్, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ల్యాపరోస్కోపీ, ఆఫ్తాల్మాలజీ వంటి విభాగాలలో అరుణాచల ఆసుపత్రి, శ్రీశ్రీ హోలిస్టిక్, సహస్ర, అవ్వారు, పల్లా, పుష్పగిరి ఐ హాస్పిటల్, కడప హాస్పిటల్‌లకు చెందిన స్పెషలిస్టు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు సంస్మరణ వారోత్సవాలు అక్టోబరు 21 నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను పోలీసు సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### స్ఫూర్తి ప్రదాతలు రక్తదాతలు..

జిల్లా పోలీసు సిబ్బంది ప్రజా పరిరక్షణ బాధ్యతతో పాటు రక్తదానం చేసి స్ఫూర్తి ప్రధాతలుగా నిలిచారని ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పురస్కరించుకొని ప్రతి రోజూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని ఉమేష్‌చంద్ర స్మారక కల్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది త్యాగ గుణం, దృఢ సంకల్పంతో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

## జగన్ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్ద పీట

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్ద పీట వేసి ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 14 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.బాబు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సచివాలయం-1 పరిధిలోని ప్రకాష్ నగర్, ఎన్టీఆర్ నగర్, చంద్ర మౌళి నగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటన. 55 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 14 వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు సుబాహాన్ బాషా, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వైకాపా నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయండి

### -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.అక్టోబర్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిరా ్మణాలను వేగం పెంచాలని, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఇంజనీర్‌లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులును ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీ రాజ్ శాఖ ఇఇలు, డిఇలు, ఏఈలతో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ తదితర శాశ్వత ప్రభుత్వ భవన నిర్మాణాలు పురోగతిపై జిల్లా కలెక్టర్ గిరీష పిస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు, అన్ని రకాల సేవలు గ్రామాల్లో ప్రజల ముందుకు తేవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో గ్రామ సచివాలయాల బిల్డింగ్ లు ఇంకా ప్రారంభం కానివి 5, బిలో బేస్మెంట్ లెవల్ 3, బేసె ్మంట్ లెవల్ 13, ఆర్ఎల్ 30, రూఫ్ లైడ్ 33, ఫినిషింగ్ 63 ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఇంకా ప్రారంభం కానివి 4, బిలో బేస్మెంట్ లెవెల్ 5, బేస్మెంట్ లెవెల్ 44, ఆర్ఎల్ 50, రూఫ్ లైడ్ 30ఫినిషింగ్ 64 ఉన్నాయన్నారు. ఇంకా ప్రారంభం కాని పనులు వెంటనే చేపట్టాలని పంచాయతీ ఇంజనీర్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వారం వారీగా ఇచ్చిన లక్ష్యాలను అధికమించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ బిల్డింగ్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా దిశా నిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్‌కుమార్, ఈఈలు, డీఈలు, ఏఈ లు తదతరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

### నందలూరు, రాజంపేటల్లో ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు

### కలెక్టర్ గిరీషా ఆదేశాలు

'వార్త'కు స్పందన

రాజంపేట అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలాలను ఎవరు ఆక్రమించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశించారు. 'వార్త' దినపత్రికలో గత 2 రోజులుగా రాజంపేట, నందలూరు మండలాల్లో ప్రభుత్వ భూముల కబ్జాపై వెలువడిన వార్త కథనాలకు స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ భూముల జోలికి వచ్చినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ ఎం.కోదండరామిరెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో స్వయంగా ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, నందలూరు భూకబ్జా జరిగిన భూమిని పరిశీలించిన విషయం తెలిసిందే. అలాగే రాజంపేట మండలంలోని జగనన్న ఊటుకూరు లేఅవుట్ పక్కనే కబ్జా జరిగిన భూమిని తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి పరిశీలించారు. చెరువు మునక భూమిగా గుర్తించి ఈ స్థలంలో ఎవరు ప్రవేశించినా క్రిమినల్ చర్యలు తీసుకొంటామని ఆదేశించారు. ఈ మేరకు ఊటుకూరు విఆర్‌ఒ వెంకటేశ్వర్లు శనివారం కబ్జా జరిగిన స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ములక్కాయలపల్లె గ్రామంలో ప్రభుత్వ భూమిని చదును చేసిన వ్యవహారంపై తహశిల్దారు విచారణకు ఆదేశించారు. ఆర్‌సై సుశీల్‌కుమార్, విఆర్‌ఒ ప్రత్యూషలు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వ స్థలంలో రైతుభరోసా కేంద్రం, విలేజ్ క్లీనిక్, గ్రంధాలయం, బల్క్ మిల్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించినట్లు తహశిల్దారు తెలిపారు.




ములక్కాయలపల్లెలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న ఆర్ఐ సుశీల్‌కుమార్, ఊటుకూరు జగనన్న లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన విఆర్‌ఒ వెంకటేశ్వర్లు

## జగన్ పాలనలో సంక్షేమ కాంతులు

### -ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి.అక్టోబర్ 29 ప్రభాతవార్త

జగన్ పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 6,7వ వార్డులలో కొత్తపల్లె 1 సచివాలయ పరిధిలోని బెంగళూరు డాక్టర్ వీధి, బడేకరీమియా వీధి, రవిహాల్ బ్యాక్ సైడ్, సద్దాం వీధి, సాహిత్యా థియేటర్ వీధులు, జెండామాను వీధి, పార్వేటి మండపం వీధులలో గడప గడప కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వీధులలో ప్రతి ఇంటా పర్యటించి సంక్షేమపథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు చేరలేదని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులతో చర్చించి వెంటనే వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్, స్థానిక కౌన్సిలర్ రౌనక్, ఇర్ఫాన్, జాకీర్, హబీబుల్లా ఖాన్, కొలిమిచాన్‌బాష, మార్కెట్‌కమిటి మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, ఫయాజ్ అహమ్మద్, ఎస్‌పిఎస్ రిజ్వాన్, సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, రియాజ్, అల్తాఫ్, గౌస్‌ఖాన్, అన్నా సలీం, తబ్రేజ్‌ఖార్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఉద్యానవన పంటలు ఉపయోగం

### - విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ జానకీరాం



ఓబులవారిపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద రైతులకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఉద్యాన మొక్కలు పంపిణీ చేయడం రైతులకు ఆపద్బాంధవి అని తిరుపతి ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ జానకీరాం అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని పెద్దఓరంపాడు, రాళ్లచెరువుపల్లెలో ఏర్పాటు చేసిన ఉద్యానవన పంటలకు ఎరువులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత సమన్వయ బలపరిశోధన పథకం పేద రైతులకు ఆపద్బాంధవి అని అన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం పేద రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా అఖిల భారత స్వచ్ఛంద సంస్థ వ్యవసాయ అభివృద్ధి పథకం ద్వారా మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు బీజం వేస్తూ సమస్యను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఓబులవారిపల్లె మండలంలో అధిక శాతం ఎస్సీ దళిత రైతులు ఉండడంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద అరటి, చీనీ, నిమ్మ, మామిడి తదితర మొక్కలను అందజేసి పేద రైతులను అభివృద్ధి దిశగా పయనింపజేసేలా అన్ని విధాలా వారికి సకాలంలో ఎరువులు పంపిణీ చేయడం, పంటలకు తెగుళ్లు వచ్చినప్పుడు సూచనలు చేస్తూ అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాజు, ముకుందలక్ష్మి, రమణ తదితరుల కృషి, శ్రమ ఎంతో ఉందని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అలాగే రైతు పాన్యం శ్రీనివాసులు రైతులతో సమావేశమై అన్ని విధాలా వారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీనివాస్, పద్మావతి, డా.గోపాల్, అనంతరాజుపేట హార్టికల్చర్ కాలేజీ ప్రొఫెసర్లు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు తీరేదెన్నడు?

### పల్లెల్లో ప్రగతి ఎప్పుడు సాధ్యమవుతుందో?

బద్వేలు రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

గతంలో కన్నా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, పంచాయతీరాజ్ కార్యాలయాలు ఏర్పాటై గ్రామీణ అభివృద్ధికి దోహద పడుతున్నాయని పత్రికలకే పరిమితమయ్యాయే తప్ప గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉండడం గమనార్హం. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఎన్నో హామీల వరాల జల్లులు కురిపించారు కానీ గ్రామీణ సంక్షేమ, అభివృద్ధి మాత్రం శూన్యంగానే ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఒక గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై కాలువ నీళ్ల దుర్వాసనతో వెళుతున్నా హరితహారులు పట్టించుకున్న దాఖలాలే లేవని వాపోతున్నారు. అధికారులకు సమస్యపై విన్నవించినప్పటికీ చూస్తాం, చేస్తాం అని కాలయాపన చేస్తున్నారే తప్ప చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే తరహాలో పలు పంచాయతీలలోను, కొంగలవీడు, బొమ్మలాటపల్లె, పలు గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా డ్రైనేజీ సమస్యలు మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షా కాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా కాలువ సమస్యలను నివారించాలని సదరు గ్రామస్తులు కోరుతున్నారు.



రోడ్డుపైన నిలిచిన మురికి నీరు.

## తంబళ్లపల్లెను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని సుందర పట్టణంగా తీర్చి దిద్దడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాలివీధి, వెంకటేశ్వరవీధి, దేవళంవీధి, విశ్వనాథవీధి, పాత పోస్టాఫీస్ వీధుల్లో ఆయన ముమ్మరంగా గడప గడపకు తిరిగి మహిళలతో కలివిడిగా మాట్లాడుతూ అమ్మా ఏ సమస్య ఉన్నా సర్పంచ్ నీలూఫర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాగునీట కుళాయిలు, డ్రైనేజీ కాలువల సమస్యలు మహిళలు ఆయన దృష్టికి తేవడంతో సంబంధిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తంబళ్లపల్లె దిశ దశ మారుస్తానన్నారు. పాత జడ్పీ హైస్కూల్ మైదానంలో స్థానికుల కార్యక్రమాల నిర్వహణకు స్టేజీ నిర్మాణం చేపట్టాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచ్ నీలూ మైనుద్దీన్‌లకు సూచించారు. తొలుత తంబళ్లపల్లె పురవీధుల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి స్థానిక మహిళలు, ప్రజలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, సర్పంచ్ నీలూఫర్, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజనీ సురేంద్ర, కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, బీసీ నాయకుడు రామ్మూర్తి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, వీఆర్వోలు భరత్ నాయక్, రమణ, మండల స్థాయి అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.



## పైపు రంధ్రమే మార్గం

- గోడ దూకడమే సుగమం..
- బ్రిడ్జీ నిర్మించని కారణంగా ఇక్కట్లలో ప్రజలు
- తమాషా చూస్తున్న పాలకులు, అధికారులు
- వెంటనే గుర్రాలగడ్డ వంతెన నిర్మించాలి
- టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీ బాషా డిమాండ్



కడప ఏడురోడ్లు, అక్టోబరు 29, ప్రభాతవార్త:

స్థానిక గుర్రాల గడ్డ, రవీంద్రనగర్ వద్ద బుగ్గవంక లోయర్ వంతెన 2021 అక్టోబరులో వచ్చిన వరదల కారణంగా కొట్టుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే సంవత్సర కాలం అవుతున్నా ఇంత వరకు వంతెన విషయం అతీ గతీ లేదు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు ఆందోళనలు చేశారు. వినతిపత్రాలు ఇచ్చారు. ఎటువంటి లాభం కలుగకపోగా కొండ నాలుకకు మందు పూస్తే ఉన్న నాలుక ఊడినట్లు చందంలా ఉన్న కాస్త బ్రిడ్జీ మార్గ ఇరువైపులా గోడ ఎత్తి మూసేశారు. గోడ కింద భాగంలో పెద్ద సిమెంటు పైపు మురికి నీరు పోయేందుకు ఏర్పాటు చేశారు. రవీంద్రనగర్ నుంచి గర్ల్స్ స్కూలు, కాలేజీ పోయే విద్యార్థులు, కూలి నాలి చేసుకొనే వారు చుట్టూ తిరిగి పోలేక అటువైపు గోడ దుంకడం, ఇటు వైపు రంధ్రం గుండా రావడం, పోవడం చేస్తున్నారు. ప్రమాదం అనీ తెలిసినా గత్యంతరం లేక పాలకులు చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తున్నారు. ఇదేమని కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులనడిగితే సీఎం వంతెన కోసం రూ.6కోట్లు కేటాయించారు, నిధులు వస్తే వంతెన పనులు చేపడతామని సమాధాని ఇస్తున్నారని సమాచారం. ఈ విధంగా జిమ్మిక్కులతో ప్రమాదంతో ప్రజలు వెళ్తుంటే పాలకులు, అధికారులు తమాషా చూస్తుండడం అన్యామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గం



ఈవిషయం కోసం పోరాటాలు చేస్తే కానీ పాలకులలో స్పందన రాదా అని ప్రశ్నించారు. రవీంద్రనగర్ వైపు నుంచి రావాలంటే గోడ ఎక్కి దూకాల్సిన దుస్థితిని పాలకులు, అధికారులు కల్పించడం ప్రజలు చేసుకున్న దురదృష్టకమన్నారు. డిప్యూటీ సీఎం, నగర మేయర్, జిల్లా కలెక్టర్, కమిషనర్ దృష్టికి స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

-టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలా బాషా



## ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

### నూతన మున్సిపల్ భవనంలో కౌన్సిల్ సమావేశం

బద్వేలు అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించడమే లక్ష్యం అని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్జీవో కాలనీలో నూతనంగా ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ భవనంలో కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్లు, కో-ఆప్షన్ మెంబర్లు మరియు పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. మున్సిపల్ సమావేశంలో పలు వార్డులలో నెలకొన్న సమస్యలను వార్డు కౌన్సిలర్లు ఛైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించే లక్ష్యంతో కృషి చేస్తున్నామని, రూ.130 కోట్ల ప్రత్యేక నిధులతో ఇప్పటికే 50 శాతం పైగా సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని, మరి కొన్ని వార్డులలో త్వరలోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.360 కోట్లు ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని కోరడం జరిగిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.130 కోట్లు నిధులు సీసీ రోడ్ల కోసం మంజూరు చేశారని, రెండవ విడత మంజూరు చేసే నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో డ్రైనేజీ కాలువలు, కల్వర్టులను పూర్తి చేస్తామన్నారు. గత పాలక వర్గాలలో కనీసం మున్సిపల్ అధికారులు కూర్చోడానికి కూడా భవనాలు లేని పరిస్థితి ఉండేదని, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధల సహకారంతో బద్వేలు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 2 కోట్ల 15 లక్షలతో మున్సిపల్ భవన నిర్మాణం, సుమారు కోటి రూపాయలు వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం, కోటి రూపాయలు వ్యయంతో ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23 సచివాలయాలు ఉన్నాయని, ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షలు ప్రత్యేక నిధులతో అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నేడు మున్సిపల్ సమావేశం అన్ని రకాల వసతులతో విశాలమైన వాతావరణంలో మున్సిపల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం అన్నారు. అనంతరం మున్సిపల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పులివెందుల తరువాత బద్వేలును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో బద్వేలు నియోజకవర్గానికి రూ.400 కోట్లు పైగా ప్రత్యేక నిధులు మంజూరు చేశారన్నారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. సెంచరీ పరిశ్రమలో స్థానికంగా ఉన్నవారికే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో పెద్ద పెద్ద షాపుల వద్ద, స్కూల్స్, కాలేజీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను ఊరి బయటికి తరలించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే కొన్ని పందులను బయటికి తరలించడం జరిగిందని, మరి కొన్ని రోజులలో పోలీసులు, నాయకుల సహకారంతో (మిగతా IVవ పేజీలో)



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ సమావేశానికి హాజరైన పాలక వర్గం.

## ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి

– ఎస్‌బీవీఆర్ కళాశాల విద్యార్థులు సాంకేతిక ప్రదర్శన


వల్లూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:



రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ లాభసాటి పంటలను పండించుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం డా.టి.మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం డా.ఎ.వీరయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తప్పెట్ల గ్రామంలో ఎస్‌బీవీఆర్ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చంద్రిక, విస్తరణ శాస్త్రవేత్త ఎస్.రామలక్ష్మిదేవి, మండల వ్యవసాయాధికారిని సాయిజ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌బీవీఆర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పంటలు విత్తనాలు, పంటలు సాగు, దిగుబడి అనేక ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నదని ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రిన్సిపల్ చంద్రిక రైతులకు వ్యవసాయంలో మెళకువలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విత్తనాల ఎంపిక, సేంద్రియ వ్యవసాయ విధానం, పురుగు మందుల వాడకం, సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు రైతులకు అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఎస్‌బీవీఆర్ విద్యార్థులు గ్రామంలో మూడు నెలల నుంచి ఉంటూ విద్యార్థులు నేర్చుకున్న పలు విషయాల గురించి రైతులకు వివరించారు. అదే విధంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటలపై అవగాహన కల్పించారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రీడలకు ఎంపిక

రామసముద్రం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



రామసముద్రం మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థులు మండల, నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మదనపల్లెలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో జరిగిన క్రీడల్లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయికి ఆదర్శపాఠశాలకు చెందిన విద్యార్థులు బాలుర విభాగం అండర్–17లో 9వ తరగతికి చెందిన విద్యార్థులు వాసు, నరసింహా, పదవరతగతిలో ఉస్మాన్, బాలికలు విభాగంలో అండర్–14 విభాగంలో లలిత, తేజశ్రీ, ఫుట్‌షాట్ విభాగంలో తేజశ్రీ ఎంపిక కావడం జరిగింది. వీరి ఎంపికను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ముని స్వామి నాయక్, పీడి ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి : ఎంపిపి

కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. శనివారం కురబలకోట తహశీల్దార్ కార్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానటరింగ్ సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను విరివిగా మంజూరు చేస్తోందని తెలిపారు. ఇందులో ఎస్‌సి, ఎస్‌టిలకు సమా నంగా పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. గతంలో వారిపట్ల వివక్షత ఉండేదని ఇపుడు ఆ పరిస్థితి లేదని ఆయన తెలిపారు. తహశీ ల్దార్ భీమేశ్వర్‌రావు మాట్లాడుతూ దళితులకు స్మశాన వాటికలు లేకుంటే వారి జనాభా లెక్కల ప్రకారం అరెకరా నుంచి ఎకరా వరకు ప్రభుత్వ డికేటి భూములను కేటాయించడం జరుగుతుందన్నారు. దళితవాడలకు రోడ్డు సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపారు.సమావేశంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, వైద్యాధికారి శ్రీధర్, ఎంఈఓ ద్వారకనాథ్ , హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి ప్రసంగించారు. వెలుగు ఏపిఎం నీరజ, ఆర్ఐ సుగుణ, విఆర్ఓలు శ్రీనివాసులురెడ్డి, ముజీబ్, జయరామిరెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడాసంబరాల పోస్టర్ల ఆవిష్కరణ

కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



జగనన్న క్రీడా సంబరాల పోస్టర్లను శనివారం మిట్స్ కళాశాలలో ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న క్రీడా సంబరాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాదికారి షఫి తెలిపారు. జిల్లా క్రీడాధికారి షఫి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, పిజికల్ డైరెక్టర్ దామోదర్, మంజు, విక్రమ్‌లతో కలసి ఈ పోస్టర్లను ఆవిష్కరించారు.

## నవరత్నాలతో పూర్తిగా పేదరికం నిర్మూలన

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాష

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



నవరత్న సంక్షేమ పథకాలతో పేదరికం పూర్తిగా నిర్మూళం అవుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్న పథకాల బుక్‌లెట్‌ను వార్డులోని గడప గడపకు తీసుకెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో ప్రజాసమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడున్నరేళ్ళలో ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇండ్లు, పెన్షన్లు, చేయూత లాంటి పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గడప గడపలో ఎమ్మెల్యేకు కౌన్సిలర్ ఖాఖా హుస్సేన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు రామిశెట్టి శివయ్య, ఎస్‌వి.రమణ, ఎంవి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, వసీంఅక్రం, డిఈ శిరీష, ఆర్‌ఓ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.


## 31న కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31న సోమవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించి అభివృద్ధి పనులకు అజెండాలో పేర్కొన్న అంశాలను ఆమోదిస్తారన్నారు. సమావేశానికి అధికారులు, కౌన్సిలర్లు హాజరు కావాలన్నారు.

## కోళ్ళబైలులో 104సేవలు ప్రారంభం

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



రూరల్ మండలం కోళ్ళబైలు గ్రామ పంచాయితీలో శనివారం సర్పంచ్ ముది వేటి ఆనందరెడ్డి 104 సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నిరుపేదల ఆరోగ్యసంక్షేమం కోసం 104 వాహనాన్ని ప్రవేశపెట్టా రన్నారు. ఈ సేవలు ద్వారా గ్రామాల్లో వివిధ జబ్బులతో ఇబ్బందిపడుతున్న వారికి ఉచితంగా వైద్యసేవలు అందించడం జరగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, డాక్టర్లు స్వాతి ప్రియాంక, గీతా భార్గవి, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించడమే తమ జీవిత లక్ష్యం

కార్యదర్శి విజయకుమార్

గోపవరం,అక్టోబర్ 29 ప్రభాతవార్త;


వీదుల వెంట శుభ్రం చేస్తూన్న దృష్యం

పంచాయితి ప్రజలకు ఎప్పటి కప్పుడు ఉత్తమ సేవలందించడమే తమ జీవిత లక్ష్యం అని కార్యదర్శి విజయకుమార్ అన్నారు.స్థానిక గోపవరం గ్రామ పంచాయితీ పరిదిలో శనివారం ప్రత్యేక శుబ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తమకు ఉన్న సిబ్బంది వల్ల తమ లక్ష్యం నిరవేరుతుందన్నారు. ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూన్నామన్నారు.ప్రస్తుతం వీదులలో వర్షం వల్ల ఏర్పడిన మట్టి దిబ్బలను తొలగించడం పట్ల పరి సర గ్రామీణులు ఆనందోత్సాహాన్ని వ్యక్తం చేశారు. అదే విదంగా అర్హులైన వారందిరికీ పింఛన్ సౌకర్యాన్ని అందిస్తూమన్నారు.గ్రామ పంచాయితీని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తూన్నామన్నారు.

## గురుకులాలయంలో ఉచిత వైద్య శిబిరం

గోపవరం,అక్టోబర్ 29 ప్రభాతవార్త;



మండలంలోని మడకలవారిపల్లెలో వెలసిన అంబేద్కర్ గురుకులంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్నిర్వహించారు.పంటి వైద్య నిపుణులు సంపత్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ పండ్లను పరీక్షించి, పంటి ఇబ్బందులున్న విద్యార్థులకు వైద్య చికిత్సలను నిర్వహించారు. అదే విదంగా కంటి వైద్య సహాయకులు హుసేనయ్య విద్యార్దులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఇందులో 56 మందికి అద్దాలు అవసరమని గుర్తించారు. వారికి త్వరలోనే కంటి అద్దాలను కూడా అంద చేస్తామన్నారు.అనంతరం ఆ పాఠశాల ప్రిన్స్‌పాల సునితా మాట్లాడుతూ విద్యార్దుల ఆరోగ్యం పట్లా ఎప్పటి కప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహీస్తూన్నామన్నారు.ఉత్తమ మైన బోదనలతో క్రమశిక్షణతో కూడుకొన్న విద్యను అందించి ప్రతి బాలిక ఉన్నత శిఖరాలకు చేరుకొనే ప్రణాళికలను ఏర్పాటు చేస్తూన్నామన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వైసిపి అబ్జర్లుగా మదనపల్లె నాయకులు

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లె, పుంగనూరు నియోజకవర్గ వైసిపి అబ్జర్లుగా మదనపల్లెకు చెందిన ఇద్దరు వైకాపా నాయకులు నియామకం అయ్యారు. ఈ మేరకు వైసిపి సెంటర్ కార్యాలయం నుంచి ఆదేశాల వచ్చాయి. మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి పుంగనూరు నియోజకవర్గ వైసిపి అబ్జర్‌గానూ, బొమ్మనచెర్వు సర్పంచ్ దండు కరుణాకర్‌రెడ్డి తంబళ్ళపల్లె నియోజకవర్గ వైసిపి అబ్జర్‌గా నియామకం అయ్యారు. వీరిద్దరి నియామకం పట్ల వైకాపా నాయకులు అభి నందనలు వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లెతో పాటు ఆ రెండు నియోజక వర్గాల్లో వచ్చే 2024 ఎన్నికల్లో వైకాపా జెండా ఎగురవేసేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

## గంగనపల్లె గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు

కాశినాయన, అక్టోబరు 29 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగనపల్లె గ్రామాలలో శనివారం వైద్యాధికారులు పర్యటించి వ్యాధిగ్రస్తులను పరామర్శించి వారి ఇంటి వద్దనే ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు, పెరాలసిస్ మరియు ఇతర వ్యాధిగ్రస్తులను ఇంటి వద్దనే పరీక్షించి మందులు అందించారు. అనంతరం డా॥ సాయి చందన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వైద్య సేవలు ఉపయోగించుకున్నారన్నారు. ఈ కార్య క్రమంలో సచివాలయ అబ్జర్వర్ చంద్రశేఖర్, సచివాలయ ఏఎన్ఎం స్రవంతి, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ సి.హెచ్.ఓ. లక్ష్మి ప్రసన్న, కంప్యూటర్ ఆపరేటర్ ఆసిఫ్ బాష, 104 డ్రైవర్ బ్రహ్మానందరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూనివర్శిటి వాలీబాల్ టీమ్‌కు మిట్స్ విద్యార్థి ఎంపిక

కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



అనంతపురం జేఎన్‌టియు యూని వర్శిటి వాలీబాల్ టీమ్‌కు మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ విద్యార్థి హరీష్ కుమార్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జేఎన్‌టియు ఇంటర్ యూనివర్శిటి వాలీబాల్ టీమ్‌కు ఈ విద్యార్థి ప్రాతినిత్యం వహిస్తారని ఆయన తెలిపారు. త్వరలో చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటిలో జరిగే వాలీబాల్ క్రీడల్లో వారు తలబడుతారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్‌చౌదరి, డైరెక్టర్ కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

## బిసిల ద్రోహి జగన్ : సురేంద్రయాదవ్

కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ద్రోహిని రాజంపేట టిడిపి పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో వినుగొండ నియోజక వర్గం టిడిపి బిసిసెల్ అధ్యక్షులు భక్తుల గోవిందరాజుల యాదవ్‌ను అధికారపార్టీ నేతల ఆదేశాలు మేరకు పోలీసులు ఒంటిమీద బట్టలు కూడా లేకుండా నగ్నంగా అత్యంత దారుణంగా పోలీసులు ఈడ్చుకెళ్ళడం ఆమానుషం అని అన్నారు. అడ్డువచ్చిన మహిళలను సైతం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు. ఇలాంటి దౌర్జన్య చర్యలను ఆయన ఖండించారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం రాబోవు రోజుల్లో బిసిలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇలాంటి దౌర్జన్యకర సంఘటనలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని చెప్పారు.

## బిసి హాస్టల్‌లో వైద్యశిబిరం

కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



కురబలకోటమండలంలోని చేనేత నగర్‌లో బిసిబాలుర వసతి గృహంలో శనివారం కురబలకోట పిహెచ్‌సి వైద్యాధికారి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కుష్టివ్యాధి సహాయ అధికారి వేణుగోపాల్ పరీక్షలు నిర్వహించారు. కంటివైద్య సహాయ అధికారి రెడ్డప్పరెడ్డి పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిజబ్బుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అంటు వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యాధికారి శ్రీధర్ హాస్టల్ సిబ్బందికి వివరించారు. శిబిరంలో సూపర్‌వైజర్ ఇందుశేఖర్, సంక్షేమ అధికారి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మానవహక్కుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోండి

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త



రాష్ట్రంలోని మానవహక్కుల దినోత్స వాన్ని సంబంధిత ఉన్నతాధికారులు నిర్వహించారు. కోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామ పంచాయతి పరిధిలోని కన్నెగుంట ఎస్‌టి కాలనిలో సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, డిటి అమరేశ్వరి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలోని ప్రతిఒక్కరు మానవహక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజంలోని ప్రతిఒక్కరు మానవ హక్కుల పట్ల వారి వారి బాధ్యతలను గుర్తించుకోవాలని అన్నారు. గిరిజనులు ముఖ్యంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

## ఏపిటిఇఏ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి

రాయచోటి టౌన్.అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం ఆదివారం రాయచోటి పట్టణంలో లయ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగే అన్నమయ్య జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశానికి అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులోని ఏపిజిఇఏ కార్యాలయం నందు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటయిన అన్నమయ్య జిల్లా మొట్టమొదటి కౌన్సిల్ సమావేశంలో సీపిఎస్ రద్దు చేసి, ఓపియస్ పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు ప్రభుత్వం బాకీపడిన డీఏలు తక్షణం చెల్లించాలని, నూతనంగా ఏర్యాపటయిన అన్నమ య్య జిల్లా కేంద్రమయిన రాయచోటిలో పని చేస్తున్న ఉద్యోగులకు పాత జిల్లాలో హెచ్ఆర్ఏ ఇస్తున్నట్లు 12 శాతం నుంచి 16 శాతం పెంచి ఇవ్వాలని, వైఎస్సార్‌సిపి ఎన్నికల మేనిఫెస్టో నందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్స్‌ను సభలో ప్రవేశబెట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఏపిజిఇఏ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.అస్కార్‌రావ్ తదితరుల రాష్ట్ర, ఇతర జిల్లాల నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రెడ్డినాయక్, జి.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ముప్పాల సుధాకర్‌రాజు, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పి.రాజా, రాయచోటి తాలూకా కమిటి అధ్యక్షుడు ఒ.సాయికుమార్, కార్యదర్శి డి.సుజిత్, కె.సదాశివారెడ్డి, మరియు జిల్లా, తాలూకా నాయకులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

రాయచోటి రూరల్.అక్టోబర్ 29 ప్రభాతవార్త




దళితులపై దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఉన్న ఒక కార్యాలయంలో జరిగిని కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కెవిపిఎస్ నాయకులు పెంచలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగటా హాజరయిన మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్టీ లపై జరుగుతున్న అత్యాచారాలు, అరాచకాలను అడ్డుకుని ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. హక్కులకై నిలబడిన దళితులపై కుల దురంకార దాడులు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజుకు దళితులను గుళ్లలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులపై దాడులకు నిరసనగా ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి. వెంకటయ్య, శివయ్య, మణి, ఆంధ్రయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి దూత జాతీయ అవార్డు గ్రహీత షబ్బీర్ బాషకు సన్మానం

రాయచోటి.అక్టోబర్ 29 ప్రభాతవార్త



శాంతిదూత జాతీయ అవార్డు గ్రహీత, భారత బిసి సమైఖ్య నేషనల్ సెక్రటరీ దుర్గం షబ్బీర్ బాష డిప్లమాటిక్ మిషన్ చైర్మన్ యుఎస్ఎ డాక్టర్ మధుకృష్ణన్ చేతులు మీదుగా చెన్నై నగరంలో యునైటెడ్ నేషనల్ యూనివర్శిటి యూఎస్ఎ ద్వారా శాంతి దూత జాతీయ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ శాంతియుతంగా ప్రపంచాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పర్యావరణాన్ని కాపాడుకుని భవిష్యత్తు తరాలకు మంచి చేయాలని కోరారు. ఈ అవార్డు నా బాధ్యతను పెంచిందని రాబోయే రోజులలో ప్రభుత్వ సహకారంతో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రజలను శాంతియుతంగా ఉండటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తానని ఆయన తెలిపారు.

## వెలుగు పాఠశాలలో నేషనల్ యూనిటీడే సెలబ్రేషన్

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



మదనపల్లె రూరల్ మండలంలోని కోళ్ళబైలు పంచాయితీ అమ్మ చెరువుమిట్టనందు వెలుగు ప్రత్యేక పాఠశాలలో నేషనల్ యూనిటి డే సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్యజిల్లా స్పోర్ట్స్ అధికారి షేక్ షఫి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న విద్యాకాను, విద్యాదీవెన, అమ్మఒడి లాంటి పథకాలు ఎన్నో ప్రారంభించారన్నారు. అదే విధంగా జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు అందిస్తున్న సేవలుపై ఉదయమోహన్‌రెడ్డిని అభినందించారు. జగనన్న స్పోర్ట్స్ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడు చేసుకోవాలని సూచించారు. వాలీబాల్, కబడ్డి, క్రికెట్, బ్యాట్‌మెంటన్ పోలీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.5లక్షలు,రెండవ బహుమతి రూ.3లక్షలు, మూడవ బహుమతి రూ.2లక్షలు, నాల్గవ బహుమతి రూ.1వరకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ ఆర్.బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీత, వెలుగు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.


## జోనల్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులు

వేంపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పులివెందుల సత్రం స్కూల్ నందు జోనల్ లెవెల్లో శనివారం జరిగిన రన్నింగ్, త్రోయింగ్ అండర్ 14 అండర్ 17 బాలుర బాలికల విభాగంలో అండర్ 17 200 మీటర్ల రన్నింగ్ లో హేమావతమ్మ మొదటి స్థానం కైవసం చేసుకున్నది. అండర్ 17 షాట్ పుట్ లో కిరణ్ కుమార్ రెడ్డి మొదటి స్థానం, త్రోలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అండర్ 14 600 మీటర్ల రన్నింగ్ లో మరియు షాట్ పుట్‌లో యశ్వంత్ కుమార్ రెడ్డి రెండింటిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బి. చక్రపాణి రెడ్డి, పిఈటి మాస్టర్స్ విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజలు



గోపవరం,అక్టోబర్ 29 ప్రభాతవార్త;

మండలంలో వల్లెరవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి శనివారం వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పరి సర గ్రామాలనుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య స్వామి భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.చీడ పీడలలాంటి మరెన్నో ఇబ్బందులకు గురైన అభాగ్యులు ఆప్తుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కన్నుల పండుగదా దర్శించుకొని తరీస్తూన్నారు.వీడయో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని భక్తులు శ్రీ స్వామివారి కార్యక్రమాలను వీక్షించారు.ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలో ఈ దేవదేవుని దర్శించుకోవడం భక్తులకు వరంగా మారింది. కాగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ప్రత్యేక అలంకరణతో భక్తులు కన్నుల పండుగగా తికించి పులకించి పోయారు.ఈ దేవదేవుని దర్శించు కోవడంతోనే తమకు ప్రశాంతత లబించిందని భక్తులు పేర్కొంటున్నారు.ఆ గ్రామానికి చెందిన రామన బోయిన ఐవారయ్య,ధర్మపత్ని గంగమ్మ.కుమారుడు వెంకట కృష్ణ,ధర్మపత్ని శ్రీలతలు అన్నదానానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.

## అన్నలూరులో కుటుంబ డాక్టర్ విధానాన్ని పరిశీలించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

మైదుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఫ్యామిలి డాక్టర్ విధానం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఖాదర్ వల్లీ పేర్కొన్నారు. శనివారం ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్నలూరు గ్రామంలో పర్యటించి కాన్సెప్ట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. 67 రకాల మందులను, 14 రకాల వైద్య పరీక్ష కిట్లను అడిగి తెలుసుకున్నారు. కాన్సెప్ట్‌లో భాగంగా అమలు చేస్తున్న రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు ప్రతి సచివాలయం పరిధిలో నెలలో రెండు సార్లు గ్రామాలను సందర్శించి ప్రజలకు చక్కటి వైద్యాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్సెప్ట్ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీనాథ్ రెడ్డి, ఎంపిహెచ్ఇఓ వెంకటరమణ, కాన్సెప్ట్ పర్యవేక్షలు జనార్ధన రావు, సూపర్‌వైజర్ రజియా సుల్తాన్, సిహెచ్ఓ సృజన, ఆశాకార్యకర్తలు పాల్గోన్నారు.

## రైతు భరోసా కేంద్రాలలో సోషల్ ఆడిట్ జాబితా

మైదుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త



మైదుకూరు మండలంలోని రైతు భరో స కేంద్రాలలో శనివారం ఈ పంట సోషల్ ఆడిట్ లిస్టును రైతులు చూసుకొనే విధంగా జాబితను విడుదల చేశారు. ఈ పంట ఖరీఫ్–2022వ సంవత్సరమునకు సంబంధించిన రైతుల జాబితాను ఈ నెల 28 నుండి 31వరకు ప్రదర్శించి అభ్యంతరాలలు ఉన్న యెడల రైతు భరోసా కేంద్రంలోని ఎఎం, విహెచ్‌లను సంప్రదించి మార్పులను చేర్పులను సరిచూసుకోవాలన్నారు. నవంబరు 1వ తేది నుండి తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులందరు తమ యొక్క అభ్యంతరాలను తెలుపవలసినదిగా మండల వ్యవసాయాధికారి పి. ప్రసన్న కోరారు.

## ఇ-క్రాఫ్ బుకింగ్ అర్హత జాబితా ప్రదర్శన

చిన్నమండెం.అక్టోబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో ప్రస్తుత ఖరీఫ్ 2022 వ సంవత్సరంలో సాగు చేయబడిన పంటల ఈక్రాఫ్ బుకింగ్‌ను శనివారం కేంద్రాలలో సిబ్బంది మరియు గ్రామ రైతుల సమక్షంలో అర్హత జాబితాను ప్రదర్శించారు. ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో అర్హత జాబితా ఉంటుందని వ్యవసాయ అధికారి గీత తెలిపారు. ఈ జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి తెలియజేయవలసినదిగా ఆమో కోరారు. తుదిజాబితా నవంబర్ 2వ తేదీన రైతు భరోసా కేంద్రాలతో ప్రదర్శిస్తారని అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని దేవగుడిపల్లెలో ఆమె పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌బికే ఏఈ అనూష, విఆర్‌ఏ శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

## 3న మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా కర్ణపు విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారం

రామాపురం.అక్టోబర్ 29 ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటి చైర్మన్‌గా నవంబర్ 3వ తేదీన కర్ణపు విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేయబడుతున్నట్లు మండల వైఎస్సార్‌సిపి కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ విశ్వనాథరెడ్డికి మోహన్‌రెడ్డి కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండేవాడని అన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తింపుగా మోహన్‌రెడ్డి ఆశిస్సులతో శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నేడు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం సంతోషదాయకమన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన విశ్వనాథరెడ్డి రైతుల సమస్యలు పరిష్కారంలో కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, జడ్పిటిసి మానస వెంకటరమణ, వైఎస్సార్‌సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, కసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ మామిళ్ల శివయ్య, భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో ఇ-క్రాఫ్ బుకింగ్ 8500 ఎకరాలు

-వ్యవసాయ అధికారిణి నాగమణి

రామాపురం.అక్టోబర్ 29 ప్రభాతవార్త



రామాపురం మండలంలో ప్రస్తుతం ఖరీఫ్ 2022 వ సంవత్సరంలో సాగు చేయబట్టిన పంటలను రైతు భరోసా కేంద్రాల సిబ్బంది మరియు గ్రామ రెవెన్యూ అధికారి జాయింట్ అజమాయిషి తో ఇ-క్రాఫ్ ద్వారా 8500 ఎకరాలు వ్యవసాయ మరియు ఉద్యాన పంటలను ఇ-క్రాఫింగ్ నందు నమోదు చేయడమయినదని మండల వ్యవసాయాధికారిణి నాగమణి తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబందింత రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి తెలయజేయవలసిందిగా ఆమె కోరారు. తుది జాబితా నవంబర్ 2వ తేదీన రైతు భరోసా కేంద్రాలతో ప్రదర్శిస్తారన్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని సరస్వతి పల్లె, చిట్లూరు, నల్లగుట్టపల్లె, ఆర్‌బికే లలో సామాజిక తనిఖీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,ఆర్‌బికే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు దళిత గిరిజన జేఏసి సమావేశం విజయవంతం చేయాలి

రామాపురం.అక్టోబర్ 29 ప్రభాతవార్త



సోమవారం వైఎస్సార్ ప్రెస్ క్లబ్ మారుతి నగర్ కడప నందు జరుగుతున్న గిరిజన జేఏసి సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన సమయకర్త మాజీ ఎంపిపి నక్క నారాయణ అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన బహుజన మైనార్టీలకు మన హక్కుల ఉల్లంఘన పై ఉద్యమించి ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు దళిత గిరిజన జేఏసి గోపాల్‌రావ్ హాజరవుతారన్నారు. ప్రస్తుత పాలన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలపై జరుగుతున్న దాడులలను దౌర్జన్యాలను ఆర్థిక అణిచివేతలను అరాచకాలను నిర్చిద్దామని, రద్దు చేసిన 27 దళితల సంక్షేమ పథకాలు పునరుద్ధిస్తామని తెలిపారు. దళితుల వజ్రాయుధమయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు 41 (ఏ) సిఆర్‌పిసి నోటీస్‌లు ఇవ్వడం అట్రాసిటి కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేయాలని ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వాలని దళితులు సాగులో ఉన్న భూములను టికెట్ పట్టాలు మంజూరు చేసి దళితుల అన్యక్రాంతమైనటువంటి భూములను దళితులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

గాలివీడు.అక్టోబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని గోరాన్ చెరువు పంచాయతీ పరిధిలో మున లిరెడ్డి గారివల్లెలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పిఆర్‌డీ వెంకటరెడ్డి పరిశీలించారు. స్థానిక ప్రజలు వర్షను నీటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని స్థానిక సర్పంచ్ దీప్తి తెలిపారు. అనంతరం డీఈ వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం : ఎస్పి

**కడప క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. స్థానిక ఉమేష్ చంద్ర స్మారక కళ్యాణమండపంలో ఇటీవల నూతన పెరేడ్ మైదానం ఆవరణలో పోలీసు సిబ్బందికి నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు ఆయన శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బందికి క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**బహుమతులందుకున్న విజేతలు..**

షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ (పురుషులు) : మొదటి స్థానం ఎస్.అలీ మౌలా(పీసీ 2732), 2వ స్థానం బీఎల్ రంగ(పీసీ2882). డబుల్స్ విభాగం: మొదటి స్థానం జి.శ్రీనివాసులు(ఏఆర్‌హెచ్‌సీ-1814), ఎన్.నాగేంద్ర (ఏఆర్‌పీసీ 2216), 2వ స్థానం ఎస్.అలీ మౌలా (పీసీ2732), ఎస్.బాబా ఫక్రుద్దీన్ (పీసీ-2731).

## పేదల జీవనోపాధికే ప్రభుత్వ పథకాలు

**పీలేరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



రాష్ట్రం పేద ప్రజల కోసం ముఖ్యంగా మహిళల కోసం ప్రభుత్వ పథకాలు మంజూరు చేసి వారి జీవనోపాధి మెరుగుకోసం నిధులు మంజూరు చేయడమే కాకుండా అమలు పరుస్తున్న వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కిందని పీలేరు సర్పంచి హబీబ్‌బాషా అన్నారు. శనివారం ఆయన గ్రామ పరిధిలోని వార్డుబటలో బాగంగా రాజీవ్‌నగర్‌కాలనీతో పాటుపలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించి వార్డుల్లో ఉన్న మహిళ సోదరులతో సమావేశ పరిచి మాట్లాడుతూ పలు సమస్యలపై ఆరా తీసి పరిష్కరించారు. పట్టణంలో ఎమ్మెల్యే చింతల ఆదేశంతో పలు వార్డుల పరిధిలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చయడం మరమ్మతులకు గురైన బోర్లను మరమ్మతుల చేయించి మంచినీటి సరఫరా యధావిధంగా సరఫరా చేస్తున్నామని మహిళల కోసం వైఎస్సర్ చేయూత కింత రూ.కోట్లు నిధులు పంపిణీ చేశామని ఆయన అన్నారు. ముఖ్యం గా మహిళల కోసం మేజర్ గ్రామ పంచాయతీలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీటితో పాటు శానిటైజర్ కార్యక్రమాన్ని కూడా ఎటువంటి ఆటంకం కలుగకుండా జరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఫైర్‌మెన్ హేమాద్రి రెడ్డికి సన్మానం

**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్త**



అగ్నిమాపక దళంలో పనిచేస్తున్న ఫైర్‌మెన్ హేమాద్రి రెడ్డికి పీలేరు అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసిన అనంరతం ఆయన మాట్లాడుతూ ఇటీవల కర్నాటక రాష్ట్రం నందిహల్లి కష్నదేవరాయ యూనివర్శిటీలో జరిగిన సౌత్‌జోన్ రాకెట్‌బాట్ చాంపియన్ షిప్ పోటీలలో 2022-23 సంవత్సరానికి జరిగిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి, రాష్ట్రాల వారి పోటీలతో పాల్గొన్న హేమాద్రి రెడ్డి రాష్ట్రానికే మొదటి స్థానంలో విజేతగా నిలవడం రాష్ట్రానికే ఆదర్శం అని పీలేరు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్యామ్ ప్రకాష్, లీడింగ్ ఫైర్ మెన్ నాగిరెడ్డి, ఫైర్‌మెన్‌లు రెడ్డిశేఖర్, బాబ్జి, చైతన్యకుమార్ యాదవ్, మహబూబ్ బాషా,శ్రీనివాసులు, హోమ్‌గార్డులు రాజేష్, షఫీ, కిశోర్‌లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ కార్యక్రమం

**కేవి.పల్లె, అక్టోబరు 29 ప్రభాతవార్తః**



ప్రథమ్ ఎడ్యుకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో టీఏఆర్ఎల్ శిక్షణ కార్యక్రమం మండలంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ముగింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోర్సు డైరెక్టర్‌గా ఎంఈఓ రెడ్డిబాషా శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు నవంబరు 1 నుంచి 90 రోజులు పాటు 3,4,5 తరగతులకు తెలుగు, గణితం సబ్జెక్టులు విద్యార్థులు ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులు తప్పక ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు చంద్ర శేఖర , శంకర, నోడల్ హెచ్ఎం వై.వి. రమణ ఎం.రెడ్డి ప్రదీప్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## జీవో నెంబరు 52ను రద్దుచేయాలి

**కేవి.పల్లె , అక్టోబరు 29 ప్రభాతవార్తః**



వాల్మీకి, బోయ, ఒరియా కులాలను గిరజనుల జాబితాలో చేర్చడాన్ని వ్యతిరే కిస్తూ గిరిజనులు శనివారం స్తానిక యల్లమ్మ ఆలయంలో సమావేశమై తదుపరి కార్యాచరణపై పలువురు గిరిజన నాయకులు జీవి రమణ మాట్లాడుతూ 32లక్షలు ఉన్న గిరిజనుల జాబితాలో 42లక్షలు ఉన్న వాల్మీకి, బోయ, ఒరియా కులాలను చేర్చడంతో గిరిజనులకు అన్యాయం చేయడమేనని ప్రభుత్వం వెంటనే జీవో నెంబరు 52ను రద్దుచేయాలని, ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిటీని రద్దుచేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

## ఈ పంట నమోదు జాబితా ప్రచురణ

**కేవీ.పల్లె, అక్టోబరు 29 ప్రభాతవార్త**



మండలంలోని అన్ని ఆర్‌బీకేలలో ఈపంట నమోదు వివరాలు ప్రచురించామని ఏఓ శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈపంట నమోదు చేసిన రైతులు వారి పేర్లను సరిచూసుకోవాలని ఏవైనా తేడాలుంటే సంబంధిత వ్యవసాయ, సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద గొడవ

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణం బస్టాండు సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద శనివారం గొడవ జరిగింది. పట్టణా నికి చెందిన దాదాఫీర్ దుకాణం పక్కనే ఓ గదిని ఏర్పాటు చేసి మద్యం తాపిస్తుం డడంతో తరచూ గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా గదికి ఎలాంటి అనుమతి లేకున్నా యదేచ్ఛగా మద్యం తాపిస్తూ గొడవలు పెదు తున్నారని జనం వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్‌లో పనిచేస్తున్న ఇద్దరూ కానిస్టేబుల్స్ బినామీ పేరుతో ఆ గదిని నిర్వహిస్తూ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండే దుకాణాలకు మద్యం సరఫరా చేస్తూ పక్కనే గదులు ఏర్పాటు చేసి మందుతాపిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణం పక్కనే అనుమతి లేకున్నా బినామి పేరుతో గదిని ఏర్పాటు చేసి మద్యం తాపించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మందుబాబులు అక్కడి మకాం వేసి గొడవలకు పాల్పడుతూ ఇబ్బంది పెడుతున్నారని వాపోతున్నారు. అదే విధంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిపస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట మహిళల వెంటపెడుతూ వేధిస్తున్నారని చెబుతున్నారు. చుదువుకునే పిల్లల రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ గొడవలపై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తూ గొడవలు పెడుతున్న కానిస్టేబుళ్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## భావన టౌన్‌షిప్ పనులు వెంటనే నిలిపి వేయాలి

**– ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి**

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



కడప నగరం మూలవంక వద్ద ఊటుకూరు గ్రామ పొలంలో నిర్మితమవు తున్న భావన టౌన్‌షిప్‌ని తక్షణమే నిలిపివేయాలని బుద్ధ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో జరిగిన అక్రమాలపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించడానికి రాష్ట్ర స్థాయి ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి వినతిపత్రాలు సమర్పించినట్లు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరు తోటి గుమ్మా రాజేంద్రనాత్‌రెడ్డి ప్రభుత్వ భూములను అక్రమ మార్గాల్లో స్వాధీనం చేసుకొని వాటిని సక్రమం చేసుకొని వందల వేల కోట్ల ప్రభుత్వ ఆస్తిని రియల్ ఎస్టేట్‌గా మార్చి సెంటు రూ.13లక్షలు చొప్పున అమ్ముతున్న వైనాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శైలజానాథ్, సీపీఎం, జనసేన పార్టీల నాయకులకు వినతి పత్రాలు అందించి పూర్తి వివరాలను వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. సీసీఎల్ఏ, మున్సిపల్ డైరెక్టర్, సంచాలకులు పట్టణ ప్రణాళిక, రాష్ట్ర స్థాయి అధికారులు అందరికీ చీఫ్ సెక్రటరీకి వీటిపై ఆధారాలు సమర్పించడం జరిగతిం దన్నారు. భావన టౌన్‌షిప్ వారు ఇప్పటి వరకు అనుమతులు రాకపోయినప్పటికీ సెంటు రూ.13 లక్షలతో అమ్ముతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మార్చి 2021లో 10 ఎకరాల భూమిని అక్రమంగా వేరే వారు చేసుకున్నారని, సైనికుల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారని వాటిని రద్దు చేయాలని గుమ్మా రాజేంద్రనాథ్‌రెడ్డి పెట్టిన లెటర్ దానిపైన అధికారులు స్పందించి విచారించిన లెటర్, తరువాత జరిగిన ఆ సర్వే నెంబర్లు క్యాన్సల్ డీడ్ అధికారులకు చూపించడం జరిగిందని వీటన్నింటిపై సమగ్ర విచారణకు ఆదేశిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆర్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు మగ్బుల్ బాషా, శంకర్‌లు పాల్గొన్నారు.

## భాషలో సరళత, గణితంలో స్పష్టత అవసరం

**– జిల్లా విద్యాశాఖాధికారి చెప్పలి దేవరాజు**

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



ప్రాథమిక స్థాయిలో జరిగే విద్యాభ్యాసం విద్యార్థికి ప్రాధాన్యత ఎక్కువగా ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పలి దేవరాజు సూచించారు. నాలుగు రోజుల పాటు కడప నగరంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న టీచింగ్ అట్ ది రైట్ లెవెల్ 3వ రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక స్థాయిలో భాషలో సరళత, గణితంలో కచ్చితత్వం అలవాటు చేయాలని అప్పుడే విద్యాభ్యాసం చక్కగా సాగడంతో పాటు విద్యార్థికి ఆసక్తికరమైన అభ్యసనం అలవాటు చేయా లని, అందుకు ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలని సూచించారు. పాఠశాలలో కొంత మంది విద్యార్థులను దత్తత కేటాయించఉకొని వారి విద్యాభ్యాసానికి, అవసరమైన మౌలిక వసతులను సమ కూర్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు బాలానాయుడు, కాంతా వలి, నాగమణి, కుమారి, హాజీరాబానులు సులభంగా గణితం నేర్పించే విధానాన్ని సరళంగా భాషపై పట్టును పెంపొందించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో వంటలు నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని ఎండీఎం ఏడీ నరసింహులు పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లెలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు మంచి నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలన్నారు. గుడ్డు, చిక్కీలు పిల్లలకు కచ్చితంగా అందించాలన్నారు. పాఠవాలల్లో వంట ఏజెన్సీలు సక్రమంగా మెనూ పాటించకపోయినా చర్యలు తప్పవన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మెనూ ప్రకారం వడ్డించారా లేదా అన్న విషయంపై కచ్చితంగా పరిశీలించాలన్నారు. ఆకుకూరలు, సాంబారు, పప్పు, కుర్మా, స్వీట్ పొంగల్ కచ్చితంగా పిల్లలకు అందించాలన్నారు. ఏ ఒక్కటి తక్కువ చేసినా ఏజెన్సీపై హెచ్ఎంలు చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చక్రనాయక్, సీఎంఓ కరుణాకర్, సిబ్బంది సునీల్‌కుమార్, హెచ్ఎం వెంకటేశ్వర్లు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## పొదుపు నేర్చుకో భవిత మార్చుకో

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 29ప్రభాతవార్త:**



చిన్న వయస్సులో నుంచే పొదుపు చేర్చుకోవడం, అలాగే పెద్దయ్యే వరకు కొనసాగించడం ద్వారా మీ భవిత మార్చుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ పొదుపు దినోత్సవం శనివారం సందర్భంగా రామాయపల్లి ఎంపిపి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు చిన్న వయస్సులోనే ఇవన్నీ నేర్చుకొని మీరు మంచి సంస్కారవంతులుగా ఎదగాలన్నారు. అత్యధిక మొత్తం పొదుపు చేసిన ప్రపవల్లిక, చరిత, అశ్విన్‌లతోపాటు టాప్ టెన్ పొదుపు విజేతలకు బహుమతులు పంపిణీ ఎస్ఐ హరిప్రసాద్, రాముడు చేతుల మీదుగా పంపిణీ చేయించారు. అందరికీ పొదుపు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు సుమతి, హరిత, పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ వనిత సభ్యులు సుజాత, రమాదేవి, సుబ్బమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.


## ఇంటి వద్దకే వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 29ప్రభాతవార్త:**

రంగసముద్రం పంచాయతీలోని ఒకటవ సచివాలయం, రెండవ సచివాలయం పరిధిలో జరిగిన ఫ్యామిలీ ఫిజిసియన్ పరిధిలో శనివారం జరిగిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో టేకూరుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినోద్‌కుమార్, 104 వైద్య అధికారులతో పాటు ఏఎన్ఎంలు నిర మ్మలమ్మ, అన్నపూర్ణమ్మ, సూపర్వైజర్ స్వామి రంగయ్య, ఐశ్వర్య, ఎమ్మెల్సీ ప్రియాంక, ఆశా వర్కర్లు రజినమ్మ, విజయలతో కలసి ప్రజలకు వైద్య సేవలు నిర్వహించారు. ఈ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నందు ఇంటింటికి వైద్యం అందుతుందన్నారు. గర్భవతులు రక్త పరీక్షలు చేయించుకొని రక్తం తక్కువ ఉన్నవారు ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో పోలీస్‌లచే వీడియో కాన్ఫరెన్స్

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



పోలీసుల అమరవీరులను స్మరించు కొంటూ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో పోలీసులచే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు, మదనపల్లె డిఎస్పి రవిమనోహరాచారిల ఆదేశాల మేరకు శనివారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశం జ్ఞానాం భిక డిగ్రీ కళాశాల కరస్పాండెట్ ఆర్.గురుప్రసాద్ ఆధ్యక్షతన నిర్వహించారు. రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ, విశ్రాంత ఎంఈఓ రెడ్డెప్ప మాట్లా డుతూ జీరోతో పిలిస్తే హీరోలా వస్తారు. డయల్ 100పై తెలియజేశారు. డిగ్రీ కళాశాల అద్యాపకులు శ్రీధర్ మాట్లాడుతూ రేయింబవల్ళు సమాజానికి కాపలా కాస్తూ ఒక బుల్లెట్‌ప్రూఫ్‌లా రక్షణ వ్యవస్థలా ఉన్న పోలీస్ యంత్రాంగమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గురుప్రసాద్ మదనపల్లె రెండవ పట్టణ ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం

**వైవీయూ అక్టోబర్ 29, ప్రభాతవార్త**



డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి హాజరై ఎమిలీ కోల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.యానిమేషన్ దినోత్సవం పురస్కరించుకుని వర్సిటీ లో ఎగ్జిబిషన్ ప్రారంభించారు.ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మాట్లాడుతూ ఈ యానిమేషన్ కోర్సును డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో ప్రవేశ పెట్టడం రాష్ట్ర విద్యార్థులకు వరమన్నారు. నేడు చిన్న వాణిజ్య ప్రకటనల నుంచి పెద్ద సినిమాల వరకు ప్రతి రంగంలో యానిమేషన్ ఉందన్నారు.యానిమేషన్ రంగానికి విపరీతమైన డిమాండ్ ఉందనీ తెలిపారు.రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వీడియో గేమ్ లు మరియు నేటి చలన చిత్రాల వరకు, అద్భుతమైన కళారూపం ద్వారా ప్రపంచం గురించి మన దృక్పథం తరచుగా ఈ యానిమేషన్ రంగానికే సాధ్యపడుతుందన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్‌కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ పవన్‌కుమార్ రెడ్డి, యానిమేషన్ కోకోఆర్డినేటర్ రవికుమార్, శాంతి, సావిత్రి, హాఫిజ్, శివకృష్ణ రెడ్డి, దినేష్, విధ్యానంద్ ఇతర విభాగ అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకటవ తేదీ టెంకాయల అమ్మకపు వేలం

**ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 29, ప్రభాతవార్త**

శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానం నందు టెంకాయల అంగడి పెట్టుకొని అమ్ముకొను హక్కుకుగాను నవంబర్ ఒకటో తేదీ మంగళవారం ఉదయం 11:30 0 గంటల నుండి ప్రొద్దుటూరు టౌన్ శ్రీ అగస్తీశ్వర స్వామి దేవస్థానం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షమున ఒక సంవత్సర కాలపరమితి క్రింద 9.11 .2022వ తేదీ నుండి 8 .11 .2023వ తేదీ అనగా ఒక సంవత్సర కాలం వరకు బహిరంగం వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాణా అధికారి శంకర బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ వేలంలో పాల్గొనదలచిన ప్రతిపాటదారుడు వేలంనకు ముందు పదివేల రూపాయలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనవలెనని తెలిపారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అన్వర్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజాసమాఖ్య ప్రధాన కార్యదర్శి గురప్ప మాట్లాడుతూ రాష్ట్ర సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా అన్వర్ సమీపంలో నిరాశ్రయులు పాదచారులు చుట్టుపక్క ప్రాంతాల ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రతివారం ఎంతో మందికి సంతృప్తిగా అన్నం పెట్టి కడుపు నింపుతున్న చల్లా రాజగోపాల్ అభినంద నీయులన్నారు భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవం తుడు ఆయనకు శక్తినివ్వాలని వారు ఆకర్షించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు కార్యక్రమంలో మురబోయిన శ్రీనివాస్, రావులూరు నాగప్రసాద్, కాటన్ వీరయ్య, యేసునాథరెడ్డి, దొంతు రామయ్య గౌడ్, నల్లం రవిశంకర్, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణపై శిక్షణా తరగతులు

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



ఏపీ అటవీశాఖ ఆధ్వర్యంలో 2 రోజుల పాటు శిక్షణా తరగతులను అటవీ శాఖా మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీరబ్ కుమార్, కార్యదర్శి ఈఎఫ్ఎస్‌టీ మరియు మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపల్ చీఫ్ కన్వీనరేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఏపీ, అటవీశాఖాధికారులు, డీఎఫ్ఓ సందీపరెడ్డి, ఎఫ్ఆర్ఓ మధుబాబు, ఏపీ రాష్ట్రానికి సంబంధించిన అన్ని జిల్లాల అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతే ఎంబీసీ లక్ష్యం

**– ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కోసం చైతన్య స్ఫూర్తి..**


**కడప కార్పొరేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



శనివారం కడప నగరంలోని పాత రిమ్స్‌లో గల బీసీ భవన్ నందు జిల్లా ఎంబీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుంకేసుల బాదుల్లా అధ్యక్షత వహించి మాట్లాడుతూ సభ్యుల ఆమోదంతో బేడ, బుడగ జంగం నాయకులు పస్తం అంజిని ఎంబీసీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో పటిష్టమైన నాయకత్వంతో కమిటీలు వేసి ఎంబీసీ ముందుకు తీసుకురావాలని కోరారు. అనంతరం అంజి మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బాదుల్లాకు, రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎంబీసీని బలోపేతం చేస్తానని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా జంపు చంద్రశేఖర్, విజయ్,కుమార్‌ను సుబ్రమణ్యంను ప్రధాన కార్యదర్శిగా నందకుమార్ జిల్లా అధ్యక్షులుగా దొమ్మర శ్రీనివాసులు, యోజన అధ్యక్షులుగా, అశోక్ కుమార్, కార్యదర్శిగా వినోద్, రెడ్డయ్య, ప్రచార కార్యదర్శిగా ఆర్.సిద్దయ్య, ఖలీల్ బాషా, జమ్మయ్య, ఆర్మీ కార్యదర్శి రామచంద్ర, నగర అధ్యక్షులుగా అలీబాషా, ఉపాధ్యక్షులుగా మల్లీ, ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, సుంకేసుల ఖాదర్‌బాషాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల పెద్దన్న, ప్రచార కార్యదర్శి నాగూరు కులాయప్ప, రామాంజనేయుల, పేట బాబు, అడ్వకేట్ రమేష్ బాబు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## నాడు-నేడు రెండో దశ పనులను పరిశీలన

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



మన బడి నాడు-నేడు రెండో దశ పోరుమామిళ్ల మండలంలో జరుగుతున్న పనులను శుక్రవారం జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. తొలుత ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, గుర్రప్పగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పీవో పరిశీలించి పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యమైన పనులు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రిటైర్డ్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ మార్కారెడ్డి, మాజీ ఉప విద్యాశాఖాధికారి నాగ మునిరెడ్డి, మండల విద్యాశాఖాధికారి రఘు, హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాపంగా బైజూస్ పాఠాలు

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

బైజూస్ పాఠాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేవని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా అధ్యక్షుడు మాదన విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. బైజూస్ పాఠాల కంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాయని తెలిపారు. అధిక శాతం విద్యార్థులకు ఆండ్రాయిడ్ ఫోన్లు అందుబాటులో లేవనేది విద్యాశాఖ గుర్తించకపోవడం శోచనీయమన్నారు. బైజూస్ కార్పొరేట్ విద్యారంగ మాయాజాలమని ఆరోపించారు.

## శిక్షణ ఫలాలతో ఉపాధి అవకాశాలు

**వైవీయూ అక్టోబర్ 29, ప్రభాతవార్త**



శిక్షణ ఫలాలు సమాజంలోకి వెళ్లాక ఉపాధి అవకాశాలను కల్పించేలా ఉన్నాయని యోగివేమన విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు కె.కృష్ణా రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ , ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రము ఆధ్వర్యంలో 30 రోజులు ఉచిత "మాస్టర్ సర్వీస్ 2.0" శిక్షణ వర్చువల్ క్లాసెస్ జరిగినవి. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి యోగి వేమన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రధాన ఆచార్యులు కె.కృష్ణా రెడ్డి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా సైన్స్ అనేది డేటాతో వాస్తవ దృగ్విషయాలను అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషించడానికి గణాంకాలు సంబంధిత పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఉపయోగించే భావన అన్నారు. శిక్షణ ప్రయోజనాలను వివరించారు. డేటా సైన్స్ అనేది కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ కంటే భిన్నమైనదన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవల ప్మెంట్ సమన్వయకర్త శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వైవీయు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ కె శ్రీనివాసరావు, నరసింహులు, అధ్యాపకులు పి సుశీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై వేగంగా స్పందిస్తున్న జగన్ : ఎమ్మెల్యే


**ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



ప్రజా ఆరోగ్య సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వేగంగా స్పందించి సియం సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేయడం, ఆపరేషన్ లకై ముందుగా ప్రభుత్వ అనుమతులు(ఎన్ ఓసి)వేంగంగా మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొనియాడారు. శనివారం ఆత్మ గౌరవ సభ ప్రాంగణంలో మైనారిటీ ఆర్లగడ్డ మౌలాలికి లివర్ మార్పిడి ఆపరేషన్ కై ముందస్తుగా 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం మంజూరు చేసిన పత్రాన్ని 12వ వార్డు వైసిపి నాయకులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్రంలో తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో నివసించే ఆళ్లగడ్డ మౌలాలి కి లివర్మార్పిడి నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి పది లక్షల ముందస్తు అనుమతులు ఇప్పించడమే కాక మొత్తం ఖర్చు రూ. 20 లక్షల అవుతుండగా మరొక మూడు లక్షల తన సొంత నిధుల నుండి ఏర్పాటు చేసి, మిగిలిన ఏడు లక్షలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కౌన్సిలర్లు మరియు నాయకుల సహాయంతో ఆ కుటుంబాన్ని పూర్తిగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలియజేశారు. గతంలో కరీముల్లాకు ఆరోగ్య సమస్యల తో ప్రాణాపాయ స్థితిలో ఉండగా 25 లక్షలు మంజూరు చేసిన సంగతి గుర్తు చేశారు. సహాయం అడిగిన 12 గంటల్లోనే 10 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృషి చేసిన ఎమ్మెల్యే రాచమల్లుకు మైనారిటీ నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ నూరి ,ఖలీల్ జిలాని కరీముల్లా మరియు 12 వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం


**ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 17 వ వార్డు చింతకుంట సరిత జయ లింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ది ఏ మేరకు ప్రజలకు చేకూరుతుందో అడిగి తెలుసుకున్నారు. వార్డులో కావాల్సిన మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. అనంతరం రెడ్డి గారి వీధిలోని వైసీపీ నాయకులు వేంపల్లి అశోక్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజిని, కౌన్సిలర్లు మోపూరు రేవతి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి. పిట్టా బాలాజీ, అనిల్ కుమార్, షేక్ కమల్ భాష వైసిపి నాయకులు ఆచారి కాలనీ శివారెడ్డి, బండి శ్రనివాసులరెడ్డి, రాయపురెడ్డి, సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు వార్తకు స్పందించిన సర్పంచ్

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 29ప్రభాతవార్త:**



కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు నానా అవస్తలు పడుతున్న విషయం విధితమే. ఈ విషయంపై ఈనెల 28న శుక్రవారం ప్రభాతవార్తలో తెల్లపాడు ఎస్సీ కాలనీలో వీధి లైట్లు వెలిగేది ఎప్పుడు? అనే అంశం ప్రచారం కావడంతో తెల్లపాడు సర్పంచ్ ఒద్దేపొగు లైసమ్మ స్పందించి ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా శనివారం వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లపాడు గ్రామ పంచాయతీలో ఎటువంటి సమస్య ఉన్న ప్రజలు మా దృష్టికి తీసుకురావాలని వచ్చిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డాక్టర్ కృష్ణవేణి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా శనివారం విధులలో చేరిన చిల్డ్రన్స్ డాక్టర్ కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి ప్రొద్దుటూరు పట్టణ, నుండే కాక సమీప గ్రామాలు, పట్టణాల నుండి కూడా వైద్య సేవల నిమిత్తం పేద ప్రజలు వస్తుంటారని, వారికి సరైన వైద్య సేవలు, వేగంగా అందిం చాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ తాను తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## మృతదేహంతో ధర్నా

**చాపాడు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మండల పరిధిలోన చియ్యపాడు గ్రామానికి చెందిన గుడి చెంచు గారి రాంబాబు అనే వ్యక్తి శుక్రవారం కమలాపురం మండల పరిధిలోని పెట్రోల్ బంకు సమీపంలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. శనివారం మృతుని భార్య ప్రమీల అతని కుటుంబ సభ్యులు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తన భర్త మృతికి కారణం అదే గ్రామానికి చెందిన పెసల సుదర్శన్ రెడ్డి అని ఇంటి వద్ద శనివారం మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తన భర్త చావుకి కారణమైన సుదర్శన రెడ్డిని అరెస్టు చేసి తన కుటుంబానికి న్యాయం చేయాలని సుదర్శనరెడ్డి ఇంటి వద్దధర్నా చేపట్టారు. చాపాడు ఎస్ఐ డాక్టర్ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించుకున్నారు.

# జోనల్‌స్థాయి క్రీడాపోటీల ఎంపికలు

**ఎర్రగుంట్ల అక్టోబర్ 29, ప్రభాతవార్త**



శనివారం ఎర్రగుంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని క్రీడా మైదానంలో జమ్మలమడుగు జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి క్రీడాకారుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లాంగ్ జంప్ ,హైజంప్, పరుగు పందెం,ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ ,బ్యాడ్మింటన్ త్రోబాల్ షాట్పుట్ క్రీడలకు అండర్ 14,అండర్ 17 ఎంపికలను నిర్వహించారు.ఈ క్రీడా పోటీలను ఎర్రగుంట్ల మున్సిపల్ ఛైర్మన్ ఎం. హర్షవర్ధన్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం ఏర్పాటు చేసుకొని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు నిలయమని ఈ మైదానం నుండి ఎందరో క్రీడాకారులు తీర్చిదిద్దబడ్డారు అని తెలిపారు. జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ ఎర్రగుంట్ల క్రీడా మైదానంలో గతం లో రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరిగాయని ఈ ప్రాంగణానికి అంతగా చరిత్ర ఉందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సహజమని ఆటల ద్వారానే శారీరక మానసిక ధారుఢ్యం కలుగుతుందని క్రీడాకారులకు మున్సిపాలిటీ తరపున ఇప్పటికీ ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల పాఠశాల హెచ్ఎం బాబు ,వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపాల్ రెడ్డి,శివశంకర్ రెడ్డితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపిజిఈఏ కార్యాలయం ప్రారంభోత్సవం

**బద్వేలు అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :**



బద్వేలు తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) నూతన భవనాన్ని తాలూకా అధ్యక్షులు డా॥ హుస్సేనయ్య ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్య నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కా రావు, రాష్ట్ర కార్యదర్శి రఘురామ నాయుడు, కడప జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఐదు డిఏలను వెంటనే చెల్లించాలని, 11వ పిఆర్‌సిలో నష్టపోయిన నష్టాన్ని త్వరలో కూర్చొని 2023 జూలై 1వ తేదీన 12వ పిఆర్‌సి అమలులోకి వస్తుందని, కనుక కమీషన్ వేసి కాలయాపన చేయకుండా డైరెక్టుగా ఎంత పిఆర్‌సి ఇచ్చేది తెలియజేయాలన్నారు. అనంతరం బద్వేలు నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను డా॥ హుస్సేనయ్య రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణ దృష్టికి తీసుకువెళ్ళారు.

# వాల్మీకులను ఓటర్లగానే గుర్తిస్తున్నారు : నల్లబోతుల

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకుల బోయలను జగన్ సర్కార్ ఓటర్లగానే గుర్తిస్తున్నారని, దదాపు నలబై లక్షల పైచిలుకు జనాభా గల వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామని నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను సీఎం జగన్ మోహన్ రెడ్డి తుంగలో తొక్కారని వాల్మీకి యువసేన రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లబోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలబై లక్షల వాల్మీకుల ఓట్లు కొల్లగొట్టటానికి జగన్ పన్నాగం పన్నారని, గత మూడు సంవత్సరాలుగా పోలవరం, అమరావతి పనులు అటకెక్కినట్లు వాల్మీకులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇచ్చిన మాటాకు జగన్ కట్టుబడలేదని, గతంలో జగన్ మోహన్ రెడ్డి వాల్మీకులకు ఇచ్చిన మాట విస్మరించి తమని ఓటర్లగానే చొస్తున్నారని, వర్గీకరణ అంశాన్ని అటక ఎక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులు జగన్ మాట నమ్మరని, ఇప్పటికయినా ఎస్టీ వర్గ ధ్రువీకరణ చేసి తీరాలని, నూతన కమిటీలు వేసి తమను మభ్యపెట్టె ప్రయత్నం చేయవద్దని, ఇకనైనా తమను ఎస్టీలుగా గుర్తించి గౌరవం కల్పించాలని ఆయన కోరారు.

# బాదుడే బాదుడులో భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలం ఓబులాపురం గ్రామ పంచాయతీలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో పెంచిన ధరల గురించి వివరించి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, కొండాపురం మండల అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్‌రెడ్డి, ముద్దనూరు, ఓబులాపురం గ్రామ నాయకులు మోపూరు రామసుబ్బారెడ్డి, మోపూరు రాజారెడ్డి, గుత్తి కృష్ణారెడ్డి, గుత్తి ప్రేమనాథ్‌రెడ్డి, జయసింహారెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, ఎస్సీ కాలనీ పుల్లయ్య, కత్తి గంగరాజు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించాలి..


**- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య**

**జమ్మలమడుగు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే అసైన్‌మెంట్ కమిటీని రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జరపాలని ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ పిలుపునిచ్చారు. జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు మాదిగ మహిళలకు అసైన్‌మెంట్ కమిటీలో భూములు ఇవ్వాలని మరియు స్మశాన వాటిక స్థలం అదే విధంగా మైలవరం మండలం నక్కవానిపల్లె ఎస్సీ మాదిగలకు, పెద్ద కొమ్మల గ్రామ ఎస్సీ మాదిగలకు స్మశాన వాటిక స్థలం చూపాలని కోరారు. కరెంటు కోసం మిద్దెలపై వైర్లు లాక్కున్నారని వర్షాకాలంలో ఆ మిద్దెలకు కంరెంటు వచ్చి ప్రమాదాలు జరిగాయని ఈ విషయాలపై మైలవం ఏఈకి చెప్పినా స్పందించలేదని 31న జమ్మలమడుగు ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలయ్య, జమ్మలమడుగు మండల అధ్యక్షుడు ఓబులేసు, మైలవరం మండల అధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పెండింగ్ ఈ చలానాలు వెంటనే చెల్లించాలి : ఎస్ఐ

**చిట్వేలి, అక్టోబరు 29 ప్రభాతవార్త**



చిట్వేలి మండల పరిధిలోని వాహనదారులు పెండింగ్‌లో ఉన్న పోలీసువారి ఈ చలానాలను వెంటనే చెల్లించాలని శనివారం ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. 2019 నుంచి నేటి వరకు అన్నిరకాల వాహనాలపై 3800 కేసుల ఈ-చలానాలు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన సంబంధిత వ్యక్తులు ఈ-చలానా యాప్‌ద్వారా గాని, మీసేవలో కాని, ఇంటర్నెట్ సెంటర్లో కాని చెల్లించాలన్నారు. అలా చెల్లించని వారి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. వాహనదారులు ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌లను తప్పక కలిగి ఉండాలని ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ తెలియజేశారు.

# కేసీ కాలువలో బాలుడు గల్లంతు

**దువ్వూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన మూరతోటి జాషువ(12) అనే బాలుడు శనివారం కేసీ కాలువలో గల్లంతయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దువ్వూరులోని ఇందిరమ్మ కాలనీకి సమీపంలోని కేసీ కాలువ వద్దకు జాషువా మరో ఇద్దరు పిల్లలతో కలిసి బహిర్భూమికి వెళ్లారు. నీటి కోసం కాల్వ వద్దకు వెళ్లి జాషువా జారి కాలువలో పడడంతో గల్లంతయ్యాడు. గుర్తించిన తోటి పిల్లలు గ్రామస్థులకు తెలపగా కాలువ వెంబడి వెతికారు. సాయంత్రం పొద్దుపోయే వరకు వెతికినా బాలుడి జాడ కనిపించలేదు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

# ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వినియోగించుకోండి

**నల్లతిమ్మాయపల్లె సర్పంచ్**

**నందలూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త**



నందలూరు మండల పరిధిలోని నల్లతిమ్మాయపల్లె సచివాలయం నందు ఎంపిడిఓ సౌభాగ్యమ్మ ఆదేశాల ప్రకారం ఆధార్ స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పంచాయతి కార్యదర్శి బ్రమరాంబ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నల్లతిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం, సోమవారం 2 రోజులు ఈ ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని, ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు నందు చిరునామా, ఫొటో మార్పు చేయడం జరుగుతుందని, ఫోన్ నంబరు లింక్ చేయడం, వేలిముద్రలు అప్‌డేట్ చేయడం వంటివి చేపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూమి విలువ నిర్ధారణకు గ్రామ సభలు

**ఎర్రగుంట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



బెంగుళూరు నుండి విజయవాడకు కడప మీదుగా జాతీయ రహదారికి సంబంధించిన భూమి విలువ నిర్ధారించడానికి ఎర్రగుంట్ల మండలం పెద్దనపాడు సుంకేసుల తిప్పలూరు గ్రామాలకు చెందిన రైతులతో శనివారం ఎర్రగుంట్ల ఎమ్మార్వో ఎం నాగేశ్వరరావు గ్రామ సభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల సూచనల మేరకే ధరలు నిర్ణయించి ప్రతిపాదనలు పంపామని, త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోతోపాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి ఆర్ ఐ సాంబశివారెడ్డి పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి. విద్యుత్ శాఖ ఏఈ దేవదానం.

పందులను బయటికి తరలిస్తామన్నారు. అలాగే పుర ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరుగా చేసి చెత్తను తరలించే ట్రాక్టర్లు వచ్చినపుడు వాటిలో వేయాలన్నారు. సమావేశానికి హాజరైన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం మిస్ అయిన సంజన అనే విద్యార్థిని ఆచూకీని తెలుసుకోవడానికి సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలోని పలు ఏరియాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ ఛైర్మెన్ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ మాట్లాడుతూ అస్తవ్యస్థంగా ఉన్న మున్సిపాలిటీలో రూ.130 కోట్లు ప్రత్యేక నిధులతో 35 వార్డులలో 50 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని, మరో కొన్ని వార్డులలో సీసీ రోడ్ల పనులు రెండో విడతలో త్వరితగతిన పూర్తవుతాయన్నారు.

**విద్యుత్ మీటర్ల సమస్యలు పరిష్కరించాలి :**

మున్సిపాలిటీ పరిధిలో ఎక్కువగా డికేటి స్థలాలలో ఇళ్ల నిర్మాణం చేసుకున్న వారికి విద్యుత్ మీటర్లు ఇవ్వలేదని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ సమావేశంలో ఛైర్మెన్ దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి విద్యుత్ శాఖ ఏఈ దేవదానంతో పట్టణంలో డికేటి స్థలాల్లో పూర్తయిన గృహాలకు విద్యుత్ మీటర్లు అందించే విధంగా కృషి చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ దేవదానం స్పందిస్తూ త్వరితగతిన విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం అజెండాలో పలు అంశాలపై చర్చించారు. పలువురు కౌన్సిలర్లు వార్డులలో నెలకొన్న సమస్యలపైన మున్సిపల్ ఛైర్మెన్, కమీషనర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

# నాణ్యత విత్తనాలు విక్రయించాలి

**దువ్వూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



మండల పరిధిలో ఉన్న విత్తన దుకాణాల యజమానులు రైతులకు నాణ్యత గల విత్తనాలు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి అమరనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని లైసెన్సు పొందిన విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మినుము, జొన్న, పెసర, కంది విత్తనాలు సేకరించి శ్యాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. దుకాణాలు విక్రయించే విత్తనాలు సుమారు 95% మొలకెత్తేలా ఉండాలన్నారు. అప్పుడే అవి నాణ్యతగలవిగా గుర్తించవచ్చన్నారు. విత్తనాలు అమ్మే సమయంలో రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. అలాగే పలు ఎరువుల దుకాణాలను, పురుగు మందుల దుకాణాలను ఆయన పరిశీలించారు.

# ఉచిత వైద్య శిబిరం..

**దువ్వూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామానికి చెందిన రామ్మోహన్ తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు కార్తీక్ కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని వివిధ రకాల జబ్బులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. జబ్బులు కల వారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన



**రాయచోటి.అక్టోబర్ 29 ప్రభాతవార్త**

వైసిపి మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ శనివారం స్థానిక కొత్తపల్లె ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిథిగా రాయచోట ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తుతం ప్రజలకు ఎంతో ముఖ్యమైన విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం, వారి ఆరోగ్యం కోసం ఆలోచించి ఉచితంగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన వైసిపి మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత వైద్య శిభిరానికి హాజరయిన సుమారు 450 మంది ప్రజలకు వైసిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో హిమాలయ ఆసుపత్రి వారు, లివిన్ ఆసుపత్రి వారు ఈ వైద్య శిభిరంలో వారి సేవలను అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బయ్యారెడ్డి, నారాయణరెడ్డి, ప్రభుత్వ వైద్యులు మహేశ్వర్‌రాజు, భాస్కర్‌రెడ్డి, ఖదీర్ బాష, మాదవీలత, ఇతర ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది ఈ వైద్య శిభిరంలో పాల్గొని వారి సేవలను ప్రజలకు అందించారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, కౌన్సిలర్ రిజ్వాన్, జాకీర్, ఆనందరెడ్డి, వైసిపి బీసి నాయకులు వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌లు సాదక్ అలి, ఆసీఫ్, రవి, శ్యామ్, నరసింహారెడ్డి, అన్నా సలీం,కాంట్రాక్టర్ రియాజుర్ రెహ్మాన్, నవరంగ్ నిసార్, మాజీ కో ఆప్షన్ జాఫర్, కో ఆప్షన్ హజరత్, గూడూరు ఇమ్రాన్, పల్లా రమేష్, గూడూరు ఇర్షాద్, దేవేంద్ర, అజ్మతుల్లా, వైఎస్సార్ ఖదీర్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న జగనన్న ప్రభుత్వం

**జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి**

**వేంపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వేంపల్లె మండల జడ్పీటీసీ సభ్యులు ఎమ్. రవి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ పాడా నిధుల కింద రూ. 60 లక్షల వ్యయంతో పాఠశాల భవన సముదాయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు దిద్దుకున్నాయని చెప్పారు. అంతేకాకుండా తరగతి గదులు, మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్స్ లే కాకుండా విద్య సామాగ్రి, అమ్మ ఒడి, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద తదితర విద్య సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఈడబ్ల్యూఐడిసి డీఈ కొండారెడ్డి, ఏఈ సుబ్రమణ్య కుమార్, సర్పంచ్ పద్మానాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డీఏవీ భారతీ విద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ

**కమలాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



కమలాపురం నియోజకవర్గ స్థాయిలో ఈనెల 27, 28 తేదీల్లో బాలయోగి గురుకుల పాఠశాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ కమలాపురం నియోజకవర్గ స్థాయిలో డీఏవీ భారతీ విద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ చూపించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలికల కబడ్డీ విభాగంలో కె.సాయి సుషుమ్న, నాగలిఖితరెడ్డి, లక్ష్మీ అలాగే ఖోఖో విభాగంలో వైశాలి, బాల్ బ్యాడ్మింటన్ విభాగం నుంచి ఐదుగురు బాలికలు, నలుగురు బాలురు, అండర్-17 బాలికల విభాగంలో వాలీబాల్ క్రీడలో నలుగురు విద్యార్థులు, త్రో బాల్ నందు నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అండర్-14 బాలుర విభాగంలో కబడ్డీ నందు చంద్ర ఓబుల్, ఖోఖోలో ఓబుల్, సత్య ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్ అండర్-14 బాలికల విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రో నందు దక్షిత ప్రథమ స్థానం, సుషుమ్న ద్వితీయ స్థానం, లాంగ్ జంప్ ద్వితీయ స్థానం రెడ్డిలక్ష్మి, అండర్-17 బాలికల విభాగంలో షాట్‌పుట్ మరియు జావెలిన్ త్రో ద్వితీయ స్థానం డి.వర్షిత, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం కౌషర్, అండర్-14 బాలుర విభాగంలో ఉమా మహేశ్వరరెడ్డి డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానం సాధించాడు. వీరంతా త్వరలో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు ఎస్.కిశోర్‌కుమార్ తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు చందును అభినందించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో “గగన్ ధర్మచక్ర” ప్రాజెక్టు

**బద్వేలు, అక్టోబరు 29 ప్రభాతవార్త :**



పట్టణంలోని గాండ్ల వీధిలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాల నందు శనివారం నాసా ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌కేపి జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బారావు పాల్గొని “గగన్ ధర్మచక్ర” ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు తయారుచేసిన స్పేస్ కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అత్యున్నత స్థాయిలో చేర్చే విధంగా, అంతరిక్ష పరిశోధనలు చేయాల్సిన అవసరం గురించి, నాసా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు విజ్ఞానం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్షంపై అవగాహన పెంచుకొని మరిన్ని పరిశోధనలు చేపట్టాలని సూచించారు. స్పేస్ కాలనీలను తయారు చేయడంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎస్‌కేపి జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బారావు అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పట్ల శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం రమణయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మణికంఠ, నాసా ఇన్‌ఛార్జ్ నాగసుబ్బరాయుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులు తయారుచేసిన స్పేస్ కాలనీలను వీక్షించి విద్యార్థులను ప్రోత్సహించారు.

# రైతుల అభివృద్ధికి పాటుపడాలి - ఎమ్మెల్యే డా॥ సుధ

**బద్వేలు అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :**



మార్కెట్ యార్డు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా॥ సుధ, డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న వైస్ ఛైర్మెన్

రైతుల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మిదేవి, వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డిలు పలువురు డైరెక్టర్లతో పరిచయ వేదికను ఏర్పాటుచేసి ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా పలువురిని సత్కరించారు. అనంతరం మార్కెట్ యార్డు కమిటీ గౌరవ అధ్యక్షులు డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ రైతుల అభివృద్ధికి నూతనంగా నియమితులైన కమిటీ కృషి చేయాలన్నారు. రైతుల సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేయడం జరిగిందని, గత ప్రభుత్వాలలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక రకాలుగా కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. రైతులకు అవసరమైన వసతులను కూడా మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డు కమిటీగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సహకారంతో తమను నియమించడం సంతోషకరం అని, రైతుల అభివృద్ధే తమ ధ్యేయంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తూ వారికి అవసరమైన అన్ని రకాల వసతులను యార్డులో కల్పిస్తా_మన్నారు. గత కమిటీ అధ్యక్షులు కల్లూరు రాజేశ్వరి, వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అబివృద్ధి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకుంటూ మార్కెట్ యార్డు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు సెక్రటరి నాగిరెడ్డితో పాటు డైరెక్టర్లు పబ్బతి చంద్ర శేఖర్‌తో పాటు పలువురు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటీలో గెస్ట్ లెక్చరర్



**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ ఈఈఈ 3, 4వ సంవత్సరం విద్యార్థులకు సిమెన్స్ కంపెనీ (బెంగళూరు) సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఎం.బాలకృష్ణంరాజు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఆన్ పవర్ జెనరేషన్ అండ్ ట్రాన్స్‌మిషన్ అనే అంశం మీద గెస్ట్ లెక్చర్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. గెస్ట్ లెక్చర్‌లో విద్యార్థులకు ఆధునికంగా పవర్ ఉత్పత్తి మరియు సరఫరాల గురించి విపులంగా తెలియజేస్తూ ఈ పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విద్యుత్తు రంగంలో పట్టు సాధించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, రీసర్చ్, ఉన్నత పదవులు అందిపుచ్చుకోవడానికి కావాల్సిన మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్, వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ గెస్ట్ లెక్చర్స్‌ను సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులను కోరారు. ఇందులో ఈఈఈ హెచ్ఓడీ కమ్ వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన రామాలయం గుడి నిర్మాణానికి కందుల నాని విరాళం

**కడప, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



కడప టౌన్ చిన్న చౌక్ ప్రాంతంలోని పక్కిరుపల్లె గ్రామంలో హరిజనవాడ ప్రజల అభ్యర్థన మేరకు నూతన రామాలయం గుడి నిర్మాణానికి కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) రూ 35 వేల రూపాయలు తన వంతుగా విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ (కువైట్) అన్నదాన కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారి ఆధ్వర్యంలో కడప ప్రకాష్‌నగర్‌లోని జేఎస్ఓఎస్ అనాథ మరియు పేద పిల్లల కోసం నిర్వహించిన స్వచ్ఛంద సంస్థలో జి.నందిని 11వ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్ మరియు సంస్థ సభ్యులు జి.వెంకట సుబ్బయ్య కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొని అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ చేసే మంచి పనిని అభినందించారు. అలాగే భారత దేశ పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగాలలో రావాలని కోరారు. అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ హిందు ముస్లిం సమైక్యత కోసం మరియు కులం, మతం అనే బేధ భావాలు లేకుండా ఇలా సమాజానికి సేవ చేయడం అలాగే ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని వివరించారు. ఖూన్‌కా రిస్తా ఛైర్మన్ మరియు అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సంస్థ కడప ఇన్‌ఛార్జి ఎం.తారిఖ్ అలీ మాట్లాడుతూ అమ్మా హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు కూడా సంస్థ ద్వారా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమీల్ మొబైల్స్ అధినేత షేక్ జమీల్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# నల్లగంగమ్మ దేవస్థానంలో రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి శైలజ

**సంబేపల్లె.అక్టోబర్ 29 ప్రభాతవార్త**



శ్రీదేవరాయి నల్లగంగమ్మ తల్లి దేవస్థానంలో రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి శైలజ శనివారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు, ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఆలయ పూజారి చేత పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనలు నిర్వహింపచేసి తీర్ధ ప్రసాదాలు అదజేశారు. అమ్మవారికి వస్త్రాలను అందజేశారు. అనంతరం జడ్జి కుటుంబ సభ్యులను దుస్సాలవలతో సత్కరించారు. ఈ సందర్భంగా జడ్జి శైలజ మాట్లాడుతూ భక్తుల పాలిట కొంగు బంగారంగా నల్లగంగమ్మ తల్లి విరాజిల్లుతోందన్నారు. ఆలయం దిన దినాభివృద్ధి చెందుతుండటంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మునగా మురళీస్వామి, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ సంవత్సరం ఫలితాలలో శ్రీ సాయిఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**రాయచోటి.అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మూడో సంవత్సరం ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. శనివారం విడుదలైన మూడవ సంవత్సరం రెండో సెమిష్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్షిటి స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే మూడవ సంవత్సరం ఫలితాల్లో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్షిటి పరిధిలో కళాఖాలను అగ్రస్థానంలో నిలబెట్టారని తెలుపుతూ విద్యార్థులను, కళాశాల అద్యాపకులను అభినందించారు. మూడవ సంవత్సరం రెండో సెమిష్టర్ ఫలితాలులో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తబుసుం ఖానం 87.04 శాతంతో మొదటి ర్యాంక్, సభఖానం మయాన 86.22 శాతంతో రెండవ ర్యాంక్, నారపనేని ఉదయశ్రీ 84.59 శాతంతో మూడవ ర్యాంక్ మరియు ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి టి.మనోజ్‌కుమార్ 85.30 శాతంతో మొదటి ర్యాంక్, ప్రియాంక 83.06 శాతంతో రెండవ ర్యాంక్, ఎస్.జావీద్ 81.93 శాతంతో మూడవ ర్యాంక్ సాధించారని తెలియజేశారు. ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి శుభహాన్, ఎలక్ట్రాన్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చంద్రశేఖర్ వివిధ విభాగాల అధిపతులు మరియు అద్యాపకులు అభినందించారు.

# జగనన్న కాలనీలో బోర్‌వెల్ ప్రారంభం

**గాలివీడు.అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని అరవీటివాండ్లపల్లె వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన బోర్‌వెఒల్‌ను ఎంపిడివో శేఖర్ నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవీటి వాండ్లపల్లె లేఅవుట్ ఎంపిక చేసిన జగనన్న కాలనీలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహాయ సహకారంతో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి, గృహ నిర్మాణ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకునే విధంగా అందుబాటులో నీటి సరఫరా, విద్యుత్ సరఫరాతో పాటు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.